క్లుప్తంగా

5వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

హసన్‌పర్తి: తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాల కోసం ఈనెల 6వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వరంగల్ వెస్ట్ ప్రిన్సిపాల్ హేమలత తెలిపారు. ప్రస్తుతం నాలువ తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాయడానికి అర్హులని పేర్కొన్నారు. నాలుగో తరగతి స్టడీ సర్టిఫికెట్‌తో పాటు ఆధార్‌కార్డు, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం విద్యార్థులతో http://tswreis. ac. in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

సీపీఐ నుంచి మాజీ కార్పొరేటర్ బహిష్కరణ

న్యూశాయంపేట: పార్టీ క్రమశిక్షణను ఉల్లఘించి, పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన హనుమకొండ కుమార్‌పల్లికి చెందిన మాజీ కార్పొరేటర్ మంచాల స్వామిచరణ్‌ను సీపీఐ నుంచి బహిష్కరించినట్లు పార్టీ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి తెలిపారు. ఈమేరకు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కు అందజేత



మామునూరు: ఖిలా వరంగల్ మండలం మామునూరు టీఎస్‌ఎస్పీ నాలుగో బెటాలియన్‌లో విధులు నిర్వహిస్తున్న గూడెల్లి రాజేష్ ఇటీవల అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. బాధిత కుటుంబానికి రూ. 50వేల చెక్కును పరిపాలన భవనంలో కమాండెంట్ శివప్రసాద్‌రెడ్డి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ కార్పస్ ఫండ్ ద్వారా విడుదలైన చెక్కును కానిస్టేబుల్ భార్య గౌతమికి అందజేసినట్లు వివరించారు. అలాగే హనుమకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రాన్ని బెటాలియన్ అధికారులు, సిబ్బంది సందర్శించి మానసిక దివ్యాంగులకు పండ్లు, రూ.22 వేల నగదును అందజేశారు. కార్యక్రమంలో ఏసీ జయరాం, రాంబాబు, వేణుగోపాల్‌రెడ్డి, ఆర్‌ఐ చంద్రన్న, ఆర్‌ఎస్‌ఐ మనోజ్, మహేష్, సోమన్న, తదితరులు పాల్గొన్నారు.

న్యూ ఇయర్ శుభాకాంక్షలు



వరంగల్: వర్ధన్నపేట శాసనసభ్యుడు కేఆర్.నాగరాజును గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఏనుమాముల పాస్టర్ల సంఘం నూతన కమిటీ సభ్యులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు షడ్రక్, దేవయ్య, ఉపాధ్యక్షుడు శేఖర్, ప్రతినిధులు కిరణ్, జోసెఫ్, థామస్, అనిల్, గాబ్రియల్, ఇజ్రాయిల్, ముఖేష్‌కుమార్, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ పాల్గొన్నారు.

జేడీఎం, డీడీఎంలను కలిసిన మార్కెట్ ఉద్యోగులు



వరంగల్: జేడీఎం మల్లేషం, డీడీఎం అజ్మీరా రాజును వరంగల్ మార్కెట్ ఉద్యోగులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డీఎంఓ ప్రసాదరావు, ఈఈ లక్ష్మణ్‌గౌడ్, గ్రేడ్ –2కార్యదర్శులు బియాబానీ, రాము, అకౌంటెంట్ రాజ్‌కుమార్, సూపర్‌వైజర్లు శివకుమార్, మురళి, వెంకన్న, నర్సింగ్‌రావు, శ్రీనునాయక్, లక్ష్మినారాయణ. జేఎంఎస్‌లు శ్రీనివాస్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

హరీశ్‌రావును కలిసిన అరూరి రమేష్



హసన్‌పర్తి: మాజీ ఎమ్మెల్యే హరీశ్‌రావును వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ బుధవారం కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

హసన్‌పర్తి తహసీల్దార్‌కు శుభాకాంక్షలు



హసన్‌పర్తి: హసన్‌పర్తి తహసీల్దార్ చల్లా ప్రసాద్‌ను డీలర్లు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రహీం, డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు మోహన్, ప్రధాన కార్యదర్శి రాజ సాంబయ్య, కోశాధికారి మేకల తిరుపతి, సభ్యులు శ్రీధర్, సిద్దార్థ, రాజిరెడ్డి, ఆర్‌ఐ ఫజల్ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి

నిట్‌లో సావిత్రిబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉద్యోగులు



యూనివర్సిటీ మహిళా పీజీ కళాశాలలో కేయూ వీసీ రమేష్..



కేయూ దూరవిద్య కేంద్రం ఆవరణలో..



సంఘ సంస్కర్త, దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నగరవ్యాప్తంగా బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి పలువురు ఘన నివాళులర్పించారు. ఆమె సేవలు, త్యాగాలను గుర్తుచేసుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



కాశిబుగ్గ: గుడిబడిలో..



కాజీపేట ఫాతిమానగర్ చౌరస్తాలో..



మధ్యకోట ప్రభుత్వ పాఠశాలలో..



వరంగల్ అండర్ బ్రిడ్జి ఓంకార్ భవన్‌లో..



రంగశాయిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..



హనుమకొండ హనుమాన్‌నగర్ కాలనీలో..



పింగిళి కళాశాలలో..



హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..



వసంతాపూర్ మండల పరిషత్ పాఠశాలలో..



కరీమాబాద్: 43వ డివిజన్ తిమ్మాపురంలో..



కేయూ దూరవిద్య కేంద్రం వద్ద..

బొల్లికుంటలో ఎమ్మెల్యే పర్యటన



మామునూరు: ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట గ్రామంలో ఎమ్మెల్యే నాగరాజు బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలతో కలిసి ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు సమర్పిస్తున్న దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం అధికారులు పనితీరు, ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలందరికి ఉచితంగా దరఖాస్తు ఫారాలు అందజేయాలని, అర్హులైన ప్రతిఒక్కరూ ఆరు గ్యారంటీ పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్, ఎస్సై కృష్ణవేణి, ఆర్పీలు, పసునూరి శ్రవణ్‌కుమార్, రాజు, కిరణ్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం



హన్మకొండ అర్బన్: ప్రజా సమస్యల పరిష్కారానికి వరంగల్ పౌర స్పందన వేదిక పోరాటం చేస్తోందని వేదిక అధ్యక్ష, కార్యదర్శులు కరేటి శంకర్‌రావు, నల్లెల్ల రాజయ్య తెలిపారు. పౌర స్పందన వేదిక వార్షిక కార్యాచరణను బుధవారం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, ఆస్పత్రుల పరిశీలన, వికలాంగుల నకిలీ సదరం సర్టిఫికెట్లపై విచారణ చేయించడం, వయో వృద్ధులకు ప్రయాణంలో రాయితీ, భిక్షాటన చేస్తున్న మహిళలు, పిల్లలు, వయోవృద్ధుల సమస్యలను జిల్లా సంక్షేమ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసేలా వార్షిక కార్యాచరణతో ముందుకు వెళ్లనున్నట్లు వివరించారు.

ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ



మడికొండ: దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు



న్యూశాయంపేటలో..

మడికొండ: 46వ డివిజన్‌లో ప్రజాపాలన దరఖాస్తులను మున్సిపల్ అధికారులు బుధవారం స్వీకరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మునిగాల సరోజన, డివిజన్ ఇన్‌చార్జ్ నాగరాణి, శానిటరీ జవాన్ మల్లయ్య, అంగన్‌వాడీ టీచర్లు, మున్సిపల్ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

రాంగోపాల్‌పూర్‌లో..

న్యూశాయంపేట: ప్రజల ఇబ్బందుల దృష్ట్యా, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు ఆదేశాల మేరకు 43వ డివిజన్ రాంగోపాల్‌పూర్‌లో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని మున్సిపల్ అధికారులు బుధవారం ప్రారంభించారు. కాంగ్రెస్ నాయకుడు డివిజన్ మాజీ అధ్యక్షుడు మాడుగుల రాజ్‌కుమార్ మాట్లాడుతూ గణేశ్‌నగర్, సాయినగర్, జయశంకర్ కాలనీ, టీచర్స్ కాలనీ, మార్కండేయ నగర్, శేషాద్రి హిల్స్‌కాలనీ వాసులు సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యాడాల దేవేందర్, దోమ సతీష్, యాడాల సమ్మయ్య, కిషోర్, నర్సింగరావు, రాజు, వినయ్, అధికారులు పాల్గొన్నారు.



ఖిలా వరంగల్: తూర్పుకోటలో..

37వ డివిజన్‌లో..

ఖిలా వరంగల్: వరంగల్ 37వ డివిజన్ తూర్పు కోటలోని పోచమ్మ గుడి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రంలో దరఖాస్తులను వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సంగరబోయిన చందర్ స్వీకరించారు. ఈనెల 6వ తేదీ వరకు దరఖాస్తులు అందజేయాలని చెప్పారు. కార్యక్రమంలో అధికారులు పూర్ణ, ఆర్పీలు, ఆశవర్కర్లు కవిత, గంగరబోయిన కవిత, సంగని లత, నలివేల రాజమణి, కల్పన, సిరబోయిన గిరి, రాజు, లక్ష్మణ్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ



విద్యారణ్యపురి: తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) రూపొందించిన నూతన సంవత్సరం –2024 డైరీ, క్యాలెండర్‌ను కలెక్టర్ సిక్తా పట్నాయక్, ట్రైనీ కలెక్టర్ శ్రద్ద శుక్లా బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నన్నబోయిన తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్, నాయకులు బెల్లంకొండ రమేష్, టీపీటీఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రఘుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి గొడిశాల సత్యనారాయణ, జిల్లా నాయకులు భీమళ్ల సారయ్య, చక్రునాయక్, భాస్కర్, వీరభద్రం, శంకర్‌రెడ్డి, సుదర్శన్, దాస్యం శ్రీరామ్ పాల్గొన్నారు.

టీపీయూఎస్ డైరీ, క్యాలెండర్..

విద్యారణ్యపురి: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) హనుమకొండ జిల్లా శాఖ రూపొందించిన నూతన సంవత్సరం –2024 డైరీ, క్యాలెండర్‌ను డీఈఓ కార్యాలయంలో హనుమకొండ డీఈఓ ఎండీ.అబ్దుల్‌హై బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు బత్తిని వీరస్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శి మునికుంట్ల సంగం శ్రీనివాస్, బాధ్యులు సత్యనారాయణ రావు, శేఖర్, దాత మహర్షి, ప్రతాపగిరి శ్రీనివాస్, రమేష్, డీఈఓ కార్యాలయ ఉద్యోగులు విజయ్‌కుమార్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

ఐద్వా పాకెట్ డైరీ..

కేయూ క్యాంపస్: హనుమకొండ జిల్లా ఐద్వా రూపొందించిన 2024 పాకెట్ డైరీని కాకతీయ యూనివర్సిటీలో వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేష్ బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఆర్.జయశ్రీ, జిల్లా సహాయ కార్యదర్శి రమాదేవి, జిల్లా కమిటీ సభ్యులు రాధిక, సుచరిత, అయేషా, యాస్మిన్ పాల్గొన్నారు.

హెల్త్ సెంటర్ ఎంప్లాయీస్ క్యాలెండర్..

గీసుకొండ : అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో డీఎంహెచ్‌ఓ వెంకటరమణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాశ్, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జన్ను కోర్నేల్, కోశాధికారి రామా రాజేష్ ఖన్నా, ఎం.శ్రీనివాస్‌బాబు, నూకల అంజి, అర్చన, సునీత, ఏకనాథం, పృథ్వీ, శ్యాంకుమార్, సంపత్‌కుమార్, మధు తదితరులు పాల్గొన్నారు.

ఆరె సంఘం క్యాలెండర్..

హన్మకొండ అర్బన్: బాలసముద్రంలోని ఆరె సంఘ భవనంలో సంఘం జిల్లా అధ్యక్షుడు హింగే శివాజీ అధ్యక్షతన బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు చెట్టుపెల్లి శివాజీ, బలేరావు మనోహర్‌రావు, కన్వీనర్ జెండా రాజేష్, ఉద్యమ కమిటీ చైర్మన్ సోమిడి అంజన్‌రావు, విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు మోటే చిరంజీవి హాజరై నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

అయోధ్య పూజిత శ్రీరామ అక్షింతల వితరణ



హన్మకొండ: శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు



దేశాయిపేట: వేంకటేశ్వరస్వామి ఆలయంలో..

హన్మకొండ: అయోధ్యలో భవ్యమైన రామమందిర ప్రాణప్రతిష్ఠను పురస్కరించుకుని చేపట్టిన శ్రీరామ పూజిత అక్షింతల వితరణ శోభాయాత్రను భక్తిశ్రద్ధతో బుధవారం నిర్వహించారు. హనుమకొండలోని శ్రీనగర్‌కాలనీ సౌత్ అభివృద్ధి కమిటీ, ఇందిరానగర్ అభివృద్ధి కమిటీ, రాఘవేంద్రనగర్ అభివృద్ధి కమిటీ, శ్రీనగర్ కాలనీ నార్త్ అభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో ఆయా కాలనీల్లో శ్రీరామ పూజిత అక్షింతల వితరణ కార్యక్రమాలను నిర్వహించారు.

13వ డివిజన్‌లో..

దేశాయిపేట: అయోధ్య రాముడి అక్షింతలను ఇంటింటా పంపిణీ చేయనున్నట్లు బాధ్యులు యోగా అరుణ తెలిపారు. 13వ డివిజన్ గణేష్‌నగర్‌లోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో అక్షింతలకు పూజ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సురేష్‌జోషి, రుక్మిణి, రమ, మాధవి, విజయలక్ష్మి, సావిత్రి, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గలో..

కాశిబుగ్గ: అయోధ్య రామమందిర అక్షింతలను శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో వరంగల్ కాశిబుగ్గలో బుధవారం ఇంటింటా పంపిణీ చేశారు. ఓసిటీ రోడ్డులోని సీతారామాంజనేయ సహిత హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం నుంచి శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో తిరుమల్, సతీష్ కట్టర్, కూచన ఏకాంబ్రం, సామల సదానందం, పోతన లక్ష్మీనర్సయ్య, రవికుమార్, శిరంశెట్టి రామయ్య, మహిళలు పాల్గొన్నారు.

66వ డివిజన్‌లో..

హసన్‌పర్తి: అయోధ్య రామ మందిర అక్షింతలను 66వ డివిజన్ హసన్‌పర్తిలోని వెంకటేశ్వరకాలనీలో బుధవారం పంపిణీ చేశారు. రామజన్మ భూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో హనుమాన్ దేవాలయ అర్చకుడు కృష్ణమూర్తి, భక్తులు వల్లాల యుగంధర్, పట్టెం శ్రీధర్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, అనిల్, నర్సింహారెడ్డి, భీష్మాచారి, యాదగిరి, యోగేశ్వర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.



కాశిబుగ్గ: అక్షింతలను పంపిణీ చేస్తూ..

మడికొండలో..

మడికొండ: అయోధ్య రామ మందిరం నుంచి వచ్చిన అక్షింతలను మడికొండ గ్రామంలో బుధవారం ఇంటింటికి వితరణ చేశారు. గ్రామంలోని శివకేశవాలయం నుంచి అక్షింతలను రామభక్తులు తీసుకొని ఇంటింటా పంపిణీ చేశారు. కార్యక్రమంలో అర్చకులు పానగోటి వెంకట్‌రావు, గడ్డం మహేందర్, ముత్తోజు సురేష్, ఎలగొండ శివ, దొంతుల సూర్యప్రకాష్, గందె సురేష్, ధార ధనుంజయ్, అన్వేష్, మహిళలు పాల్గొన్నారు.

36వ డివిజన్‌లో..

న్యూశాయంపేట: అయోధ్య రామ మందిర అక్షింతలను 36వ డివిజన్ ప్రాంతంలో బుధవారం పంపిణీ చేశారు. చింతల్, పాత చింతల్, ఆర్‌ఎస్‌నగర్, జేజీనగర్, చంద్రవదన్ కాలనీ, పుప్పాల గుట్ట, ఏసిరెడ్డినగర్ ప్రాంతాల్లోని ప్రజలకు అక్షింతలు అందజేశారు. కార్యక్రమంలో శ్రీరామ మందిర తీర్థ క్షేత్ర ట్రస్ట్ సంయోజక్ జే.సుగుణాకర్, సహాయ సంయోజక్ ఆడెపు వెంకటేశ్, రాజు, శ్రీనివాస్, గడల రమేష్, రాజేంద్రప్రసాద్, రాజ్‌కుమార్, శేఖర్, రాజు, నవీన్, శ్రీధర్, దేవేందర్, ప్రతాప్, నరేష్, మధు, మధుకుమార్ పాల్గొన్నారు.



మడికొండలో అక్షింతలను పంపిణీ చేస్తున్న భక్తులు



న్యూశాయంపేట: ర్యాలీలో పాల్గొన్న సభ్యులు

న్యాయం చేయాలని ఆటోడ్రైవర్ల భిక్షాటన



భిక్షాటన చేస్తూ ర్యాలీగా వెళ్తున్న ఆటో డ్రైవర్లు

హన్మకొండ: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం వలన తాము ఉపాధి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ, ఆ పథకాన్ని రద్దు చేయాలని ఆటో డ్రైవర్లు కోరారు. ఈమేరకు వేయి స్తంభాల గుడి నుంచి హనుమకొండ చౌరస్తా వరకు భిక్షాటన చేస్తూ బుధవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటోడ్రైవర్ల జేఏసీ నాయకుడు ఇసంపెల్లి సంజీవ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో భాగంగా అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వలన తమ కుటుంబాలు వీధిన పడే దుస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి ఆటోడ్రైవర్లకు జీవనభృతి కింద నెలకు రూ.15వేలు ప్రకటించి, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్ల జేఏసీ నాయకులు మడికొండ బాబు, కలకోట్ల జయరాం, పసునూరి బాబు, మంద శ్రీధర్‌రెడ్డి, చీకటి కుమార్, బొల్లం సంజీవ, గుండా రమేష్, సముద్రాల సాయిలు, పసునూరి శ్రీనివాస్, ఖాజాపాషా, మాషుక్, రాజు, ఎండీ.అహ్మద్, భూక్యానాయక్, పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

హసన్‌పర్తి: విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సైబర్ క్రైం ఏసీపీ విజయ్‌కుమార్ సూచించారు. కాకతీయ యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శివాని కళాశాలలో 'సైబర్ జాగృతి దివస్' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈమేరకు నేరాలు, సైబర్ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మొబైల్ ఫోన్, ఈ–మెయిల్‌కు వచ్చే మెసేజ్‌లపై జాగ్రత్తగా వ్యవహించాలని చెప్పారు. సైబర్ నేరానికి గురైనట్లు గ్రహిస్తే వెంటనే 100, 1098, 1930 టోల్‌ఫ్రీ నంబర్లకు డయల్ చేయాలని చెప్పారు. సమావేశంలో సైబర్ క్రైం ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ, కేయూసీ ఇన్‌స్పెక్టర్ అబ్బయ్య, ఎస్సైలు సురేష్, శివాని, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏసీపీ విజయ్‌కుమార్

కళాశాలకు పూర్వ విద్యార్థుల విరాళం



విరాళం అందిస్తున్న పూర్వ విద్యార్థులు

రామన్నపేట: వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు తమ కళాశాలకు విరాళం అందజేశారు. తరగతి గదుల్లో విద్యార్థులకు డ్యూయల్ బెంచీల కోసం ఈద ఇన్‌స్టిట్యూట్ ఫర్ సివిక్ లీడర్‌షిప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 1981 –84 బ్యాచ్‌కు చెందిన ఈద వాసుదేవారెడ్డి రూ.లక్ష బుధవారం అందించారు. అలాగే 1978 –81వ బ్యాచ్‌కు చెందిన కట్ట మహిపాల్‌రెడ్డి రూ.25 వేలు అందించారు. ఈ సందర్భంగా విరాళాలు అందించిన దాతలను ప్రిన్సిపాల్ బైరి ప్రభాకర్, అధ్యాపకులు సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల పూర్వ విద్యార్థులు టీఎస్.స్వామి, భీమ్‌రామ్, ఆనంద్‌కుమార్, నాగరాజరావు, మేకల అక్షయ్, అంజయ్య, దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



గీసుకొండ : జిల్లాలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని టీజీపీఏ (తెలంగాణ ఫార్మసిస్ట్స్ అసోసియేషన్) రాష్ట్ర అధ్యక్షుడు బత్తిని సుదర్శన్ గౌడ్ కోరారు. బుధవారం డీఎంహెచ్‌ఓ వెంకటరమణను కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్న వైద్య, ఆరోగ్యశాఖ ఉద్యోగులు.. నేషనల్ హెల్త్ ప్రోగ్రాంలు, స్టేట్ హెల్త్ ప్రోగ్రాంలు అన్ని విజయవంతంగా పూర్తి చేసి రాష్ట్రస్థాయిలో జిల్లాను ముందంజలో ఉంచేందుకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర నాయకులు మంచిక ప్రమోద్‌కుమార్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ గోపాల్‌రావు, డెమోలు ఈదురు అనిల్‌కుమార్, నవీన్, రాజ్‌కుమార్, రాధిక, మేరీ, విజయలక్ష్మి, రజినీకాంత్, మనోజ, సృజన పాల్గొన్నారు.

గంటన్నర సేపు ట్రాఫిక్ అంతరాయం

హసన్‌పర్తి: హనుమకొండ – కరీంనగర్ ప్రధాన రహదారిలోని చింతగట్టు క్యాంప్ సమీపంలో బుధవారం సాయంత్రం గంటన్నర పాటు ట్రాఫిక్ స్తంభించింది. క్యాంప్ సమీపంలోని ఎస్సారెస్పీ బ్రిడ్జి వద్ద ద్విచక్ర వాహదారుడిపైకి లారీ దూసుకురావడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఈమేరకు సమాచారం అందుకున్న కాకతీయ యూనివర్సిటీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ అబ్బయ్య, ట్రాఫిక్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.